# The Fifth Book of Moses, called Deuteronomy

# ద్వితీయోపదేశ కాండము

## ద్వితీయోపదేశ కాండము 1వ అధ్యాయము

### మోషే ఇశ్రాయేలీయులతో చెప్పిన మాటలు

1 యొర్దాను ఇద్దరినున్న అరణ్యములో, అనగా పారానుకును తోపెలు, లాబాను, హజేరోతు, దీజాహాబను స్థలములకును మధ్య
సూపునకు ఎదురుగానున్న ఆరాబాలో మోషే ఇశ్రాయేలీయులందరితో చెప్పిన మాటలు ఇవే. 2 హోరేబునుండి శేయీరు మన్నెపు
మార్గముగా కాదేషు బర్నేయవరకు పదకొండు దినముల ప్రయాణము. 3 హెష్బోనులో నివసించిన అమోరీయుల రాజైన సీహోనును
అష్తారోతులో నివసించిన బాషాను రాజైన ఓగును ఎద్రెయీలో హతము చేసిన తరువాత 4 నలుబదియవ సంవత్సరములో పదకొండవ
నెల మొదటి తేదీని మోషే ఇశ్రాయేలీయులకు బోధించుటకై యెహోవా తన కాజ్ఞాపించినదంతయు వారితో చెప్పెను. 5 యొర్దాను ఇద్దరి
నున్న మోయాబు దేశమున మోషే యీ ధర్మశాస్త్రమును ప్రకటింపమొదలుపెట్టి ఇట్లనెను 6 – మన దేవుడైన యెహోవా హోరేబులో
మనకు ఈలాగు సెలవిచ్చెను – ఈ పర్వతము నొద్ద మీరు నివసించిన కాలము చాలును; 7 మీరు తిరిగి ప్రయాణమై అమోరీయుల
మన్నెమునకును, అరాబాలోను, మన్నెములోను, లోయలోను, దక్షిణదిక్కున సముద్రతీరములోనున్న స్థలములన్నిటికిని, కనాను
దేశమునకును, లెబానోనుకును, మహానదియైన యూఫ్రటీసువరకును వెళ్లుడి. 8 ఇదిగో ఆ దేశమును మీకు అప్పగించితిని మీరు వెళ్లి
యెహోవా మీ పితరులైన అబ్రాహాము ఇస్సాకు యాకోబులకును వారి తరువాత వారి సంతానముకును ఇచ్చెదనని నేను ప్రమాణము
చేసిన దేశమును స్వాధీనపరచుకొనుడి.

**Deuteronomy 1:** ***The words Moses spake to Israel in the plains of Moab, The promise of Canaan.*** 1:1 These *be* the words which Moses spake unto all Israel on this side Jordan in the wilderness, in the plain over
against the Red *sea,* between Paran, and Tophel, and Laban, and Hazeroth, and Dizahab. 1:2 (*There are* eleven days' *journey*
from Horeb by the way of mount Seir unto Kadesh-barnea.) 1:3 And it came to pass in the fortieth year, in the eleventh month, on
the first *day* of the month, *that* Moses spake unto the children of Israel, according unto all that the LORD had given him in
commandment unto them; 1:4 After he had slain Sihon the king of the Amorites, which dwelt in Heshbon, and Og the king of
Bashan, which dwelt at Astaroth in Edrei: 1:5 On this side Jordan, in the land of Moab, began Moses to declare this law, saying,
1:6 The LORD our God spake unto us in Horeb, saying, Ye have dwelt long enough in this mount: 1:7 Turn you, and take your
journey, and go to the mount of the Amorites, and unto all *the places* nigh thereunto, in the plain, in the hills, and in the vale, and
in the south, and by the sea side, to the land of the Canaanites, and unto Lebanon, unto the great river, the river Euphrates. 1:8
Behold, I have set the land before you: go in and possess the land which the LORD sware unto your fathers, Abraham, Isaac, and
Jacob, to give unto them and to their seed after them.

### న్యాయాధిపతులుగా పెద్దల నియామకము

9 అప్పుడు నేను – ఒంటిరిగా మిమ్మును భరింపలేను. 10 మీ దేవుడైన యెహోవా మిమ్ము విస్తరింపజేసెను గనుక నేడు
మీరు ఆకాశనక్షత్రములవలె విస్తరించియున్నారు. 11 మీ పితరుల దేవుడైన యెమోవా మీ జనసంఖ్యను వెయ్యి రెట్లు ఎక్కువచేసి,
తాను మీతో చెప్పినట్లు మిమ్మును ఆశీర్వదించునుగాక. 12 నేనొక్కడనే మీ కష్టమును మీ భారమును మీ వివాదమును ఎట్లు
భరింపగలను? 13 జ్ఞానవివేకములు కలిగి, మీ మీ గోత్రములలో ప్రసిద్ధి చెందిన మనుష్యులను ఏర్పరచుకొనుడి; వారిని మీ మీద
నియమించెదనని మీతో చెప్పగా 14 మీరు – నీవు చెప్పిన మాటచొప్పున చేయుట మంచిదని నాకు ఉత్తరమిచ్చితిరి. 15 కాబట్టి
బుద్ధి కలిగి ప్రసిద్ధులైన మీ మీ గోత్రములోని ముఖ్యులను పిలిపించుకొని, మీ గోత్రములకు న్యాయాధిపతులుగా ఉండుటకై వెయ్యి
మందికి ఒకడును, నూరుమందికి ఒకడును ఏబదిమందికి ఒకడును, పదిమందికి ఒకడును వారిని, మీ మీద నేను నియమించితిని.
16 అప్పుడు నేను మీ న్యాయాధిపతులతో – మీ సహోదరుల వ్యాజ్యెములను తీర్చి, ప్రతి మనుష్యునికిని వాని సహోదరునికిని వాని
యొద్దనున్న పరదేశికిని న్యాయమునుబట్టి మీరు తీర్పు తీర్చవలెను. 17 తీర్పు తీర్చునప్పుడు అల్పుల సంగతి గాని ఘనుల సంగతిగాని
పక్షపాతము లేకుండ వినవలెను; న్యాయపుతీర్పు దేవునిదే. కాబట్టి మీరు మనుష్యుని ముఖము చూచి భయపడవద్దు. మీకు అసాధ్యమైన
కఠిన వ్యాజ్యెమును నా యొద్దకు తీసికొని రావలెను; నేను దానిని విచారించెదని వారి కాజ్ఞాపించితిని. 18 మరియు మీరు చేయవలసిన

సమస్తకార్యములను గూర్చి అప్పుడు మీకాజ్ఞాపించితిని.

***Judges provided for the people.*** 1:9 And I spake unto you at that time, saying, I am not able to bear you myself alone: 1:10 The LORD your God hath multiplied you, and, behold, ye *are* this day as the stars of heaven for multitude. 1:11 (The LORD God of your fathers make you a thousand times so many more as ye *are,* and bless you, as he hath promised you!) 1:12 How can I myself alone bear your cumbrance, and your burden, and your strife? 1:13 Take you wise men, and understanding, and known among your tribes, and I will make them rulers over you. 1:14 And ye answered me, and said, The thing which thou hast spoken is good *for us* to do. 1:15 So I took the chief of your tribes, wise men, and known, and made them heads over you, captains over thousands, and captains over hundreds, and captains over fifties, and captains over tens, and officers among your tribes. 1:16 And I charged your judges at that time, saying, Hear *the causes* between your brethren, and judge righteously between *every* man and his brother, and the stranger *that is* with him. 1:17 Ye shall not respect persons in judgment; *but* ye shall hear the small as well as the great; ye shall not be afraid of the face of man; for the judgment *is* God's: and the cause that is too hard for you, bring *it* unto me, and I will hear it. 1:18 And I commanded you at that time all the things which ye should do.

## ముందుగా వేగులవారు

19 మనము హోరేబునుండి సాగి మన దేవుడైన యెహోవా మనకాజ్ఞాపించినట్లు మీరు చూచిన ఆ ఘోరమైన మహారణ్యములో
నుండి వచ్చి, అమోరీయుల మన్నెపు మార్గమున కాదేషు బర్నేయకు చేరితిమి. 20 అప్పుడు నేను – మనదేవుడైన యెహోవా మనకిచ్చు
చున్న అమోరీయుల మన్నెమునకు వచ్చియున్నాము. 21 ఇదిగో నీ దేవుడైన యెహోవా యీ దేశమును నీకు అప్పగించెను. నీ పితరుల
దేవుడైన యెహోవా నీతో సెలవిచ్చినట్లు వాని స్వాధీనపరచుకొనుము, భయపడకుము, అధైర్యపడకుమని నీతో చెప్పితిని. 22 అప్పుడు
మీరందరు నాయొద్దకు వచ్చి –మనకంటె ముందుగా మనుష్యులను పంపుదము, వారు మనకొరకు ఈ దేశమును వేగు జూచి, తిరిగి
వచ్చి అందులోనికి మనము వెళ్లవలసిన త్రోవను గూర్చియు, మనము చేరవలసిన పురములను గూర్చియు మనకు వర్తమానము
చెప్పుదురంటిరి. 23 ఆ మాట మంచిదనుకొని నేను గోత్రమొక్కంటికి ఒక మనుష్యుని చొప్పున పన్నిద్దరు మనుష్యులను పిలిపించితిని.
24 వారు తిరిగి ఆ మన్నెమునకు పోయి ఎష్కోలు లోయకు వచ్చి దాని వేగుజూచి ఆ దేశఫలములను చేత పట్టుకొని 25 మనయొద్దకు
తీసికొని వచ్చి – మనదేవుడైన యెహోవా మనకిచ్చుచున్న దేశము మంచిదని మనకు తెలియజెప్పిరి.

***Of the sending the spies-God's anger for their unbelief and disobedience.*** 1:19 And when we departed from Horeb, we went through all that great and terrible wilderness, which ye saw by the way of the mountain of the Amorites, as the LORD our God commanded us; and we came to Kadesh-barnea. 1:20 And I said unto you, Ye are come unto the mountain of the Amorites, which the LORD our God doth give unto us. 1:21 Behold, the LORD thy God hath set the land before thee: go up *and* possess *it,* as the LORD God of thy fathers hath said unto thee; fear not, neither be discouraged. 1:22 And ye came near unto me every one of you, and said, We will send men before us, and they shall search us out the land, and bring us word again by what way we must go up, and into what cities we shall come. 1:23 and the saying pleased me well: and I took twelve men of you, one of a tribe: 1:24 And they turned and went up into the mountain, and came unto the valley of Eshcol, and searched it out. 1:25 And they took of the fruit of the land in their hands, and brought *it* down unto us, and brought us word again, and said, *It is* a good land which the LORD our God doth give us.

## యెహోవా సెలవిచ్చిన మాటపై తిరుగుబాటు

26 అయితే మీరు వెళ్లనొల్లక మీ దేవుడైన యెహోవా సెలవిచ్చిన మాటకు తిరుగబడి 27 మీ గుడారములలో సణుగుచు
– యెహోవా మనయందు పగపట్టినందున మనలను సంహరించునట్లు అమోరీయులచేతికి మనలను అప్పగించుటకు ఐగుప్తుదేశములో
నుండి మనలను రప్పించియున్నాడు. 28 మనమెక్కడికి వెళ్లగలము? మన సహోదరులు – అక్కడికి జనులు మనకంటె బలిష్ఠులను
ఎత్తరులునై యున్నారు; ఆ పట్టణములు గొప్పవై ఆకాశమునంటు ప్రాకారములతో నున్నవి; అక్కడ అనాకీయులను చూచితిమని చెప్పి
మా హృదయములను కరగజేసిరని మీరు చెప్పితిమని 29 అప్పుడు నేను మిమ్మును చూచి దిగులు పడకుడి, వారికి భయపడకుడి,
30 మీకు ముందర నడుచుచున్న మీ దేవుడైన యెహోవా మీ కన్నుల యెదుట 31 ఐగుప్తులోను అరణ్యములోను మీ కొరకు
చేసినట్టు మీ పక్షముగా యుద్ధము చేయును, మీరు ఈ చోటికి చేరువరకు మీరు వచ్చిన మార్గమంతటిలోను మనుష్యుడు తన
కుమారుని ఎత్తికొనునట్లు మీ దేవుడైన యెహోవా మిమ్మును ఎత్తికొని వచ్చిన సంగతి మీరెరుగుదురని మీతో చెప్పితిని. 32 అయితే
మీకు త్రోవ చూపించి మీ గుడారములను వేయవలసిన స్థలమును మీకు సిద్ధపరచునట్లు 33 రాత్రి అగ్నిలోను పగలు మేఘములోను
మీకు ముందర నడిచిన మీ దేవుడైన యెహోవాయందు మీరు విశ్వాసముంచలేదు. 34। కాగా యెహోవా మీరు చెప్పిన మాటలు
విని 35 బహుగా కోపపడి – నేను మీ పితరులకిచ్చెదనని ప్రమాణముచేసిన యీ మంచి దేశమును ఈ చెడ్డతరము వారిలో
36 యెఫున్నె కుమారుడైన కాలేబు తప్ప మరి ఎవడును చూడడు. అతడు పూర్ణమనస్సుతో యెహోవాను అనుసరించెను గనుక అతడు

దానిని చూచును. అతడు అడుగుపెట్టిన దేశమును నేను అతనికిని అతని సంతానమునకును ఇచ్చెదనని ప్రమాణము చేసెను.
37 మరియు యెహోవా మిమ్మునుబట్టి నామీద కోపపడి – నీ పరిచారకుడగు నూను కుమారుడైన యెహోషువ దానిలో ప్రవేశించును
గాని నీవు దానిలో ప్రవేశింపవు. 38 అతడు ఇశ్రాయేలీయులు దాని స్వాధీనపరచుకొన చేయును గనుక అతని ధైర్యపరచుము.
39 ఆ దినమున మంచిచెడ్డల నెరుగని మీ కుమారులు, అనగా – అపహరింపబడుదురని మీరు చెప్పిన మీ పిల్లలు దానిలో
ప్రవేశింతురు; దానిని వారి కిచ్చెదను; వారు దానిని స్వాధీనపరచుకొందురు. 40 మీరు తిరిగి ఎఱ్ఱసముద్రమార్గముగా అరణ్యమునకు
ప్రయాణము చేయుడని చెప్పెను. 41 అందుకు మీరు – మేము యెహోవాకు విరోధముగా పాపము చేసితిమి; మా దేవుడైన యెహోవా
మాకాజ్ఞాపించిన మాటలన్నిటి ననుసరించి మేము పోయి యుద్ధము చేసెదమని నాతో ఉత్తరమిచ్చి, మీరందరు మీ ఆయుధములను
కట్టుకొని, ఆలోచింపక ఆ మన్నెమునకు పోగా 42 యెహోవా నాతో ఇట్లనెను – యుద్ధమునకు పోకుడి; నేను మీ మధ్యనుండను
గనుక వెళ్లకఉడి; మీరు వెళ్లినను మీ శత్రువుల యెదుట హతము చేయబడుదురని వారితో చెప్పుము. 43 ఆ మాటలు నేను మీతో
చెప్పినప్పుడు మీరు వినక యెహోవా మాటకు తిరుగబడి మూర్ఖులై ఆ మన్నెమునకు వెళ్లితిరి. 44 అప్పుడు ఆ మన్నెములో నివసించిన
అమోరీయులు మీకెదురుగా బయలుదేరివచ్చి, కందిరీగలవలె మిమ్ము తరిమి హోర్మావరకు 45 శేయీరులో మిమ్ము హతముచేసిరి.
45 తరువాత మీరు తిరిగివచ్చి యెహోవా సన్నిధిని యేడ్వగా, యెహోవా మీ మొఱను లక్ష్యపెట్టలేదు, మీ మాట వినలదు. 46 కాగా
మీరు కాదేషులో బహు దినములు నివసించితిరి. మీరు నివసించిన దినములెన్నో మీకు తెలిసినవి.

***Rebellion Against the LORD*** 1:26 Notwithstanding ye would not go up, but rebelled against the commandment of the LORD your God: 1:27 And ye murmured in your tents, and said, Because the LORD hated us, he hath brought us forth out of the land of Egypt, to deliver us into the hand of the Amorites, to destroy us. 1:28 Whither shall we go up? our brethren have discouraged our heart, saying, The people *is* greater and taller than we; the cities *are* great and walled up to heaven; and moreover we have seen the sons of the Anakims there. 1:29 Then I said unto you, Dread not, neither be afraid of them. 1:30 The LORD your God which goeth before you, he shall fight for you, according to all that he did for you in Egypt before your eyes; 1:31 And in the wilderness, where thou hast seen how that the LORD thy God bare thee, as a man doth bear his son, in all the way that ye went, until ye came into this place. 1:32 Yet in this thing ye did not believe the LORD your God, 1:33 Who went in the way before you, to search you out a place to pitch your tents *in,* in fire by night, to shew you by what way ye should go, and in a cloud by day. 1:34 And the LORD heard the voice of your words, and was wroth, and sware, saying, 1:35 Surely there shall not one of these men of this evil generation see that good land, which I sware to give unto your fathers, 1:36 Save Caleb the son of Jephunneh; he shall see it, and to him will I give the land that he hath trodden upon, and to his children, because he hath wholly followed the LORD. 1:37 Also the LORD was angry with me for your sakes, saying, Thou also shalt not go in thither. 1:38 *But* Joshua the son of Nun, which standeth before thee, he shall go in thither: encourage him: for he shall cause Israel to inherit it. 1:39 Moreover your little ones, which ye said should be a prey, and your children, which in that day had no knowledge between good and evil, they shall go in thither, and unto them will I give it, and they shall possess it. 1:40 But *as for* you, turn you, and take your journey into the wilderness by the way of the Red sea. 1:41 Then ye answered and said unto me, We have sinned against the LORD, we will go up and fight, according to all that the LORD our God commanded us. And when ye had girded on every man his weapons of war, ye were ready to go up into the hill. 1:42 And the LORD said unto me, Say unto them, Go not up, neither fight; for I *am* not among you; lest ye be smitten before your enemies. 1:43 So I spake unto you; and ye would not hear, but rebelled against the commandment of the LORD, and went presumptuously up into the hill. 1:44 And the Amorites, which dwelt in that mountain, came out against you, and chased you, as bees do, and destroyed you in Seir, *even* unto Hormah. 1:45 And ye returned and wept before the LORD; but the LORD would not hearken to your voice, nor give ear unto you. 1:46 So ye abode in Kadesh many days, according unto the days that ye abode *there.*